# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper

సంపుటి : 01 | సంచిక : 143 | శుక్రవారం | 05-06-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938



GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >


## రణ్‌వీర్ సింగ్ పై బ్యాన్ ఎత్తివేత




బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్, ప్రముఖ నిర్మాణ సంస్థ ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ అధినేత ఫర్హాన్ అక్తర్ మధ్య 'డాన్ 3' విషయంలో తలెత్తిన వివాదం బాలీవుడ్ లో తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. దురంధర్ హిట్ అయ్యాక డాన్ 3 సినిమాకు నో చెప్పడంతో తమకు దాదాపు రూ.45 కోట్ల భారీ నష్టం వాటిల్లిందని ఆ మొత్తాన్ని నష్టపరిహారంగా చెల్లించాలని నిర్మాతలు డిమాండ్ చేశారు. ఈ వివాదం కాస్తా ముదరడంతో 'ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయిస్' రంగంలోకి దిగి మే 25న రణ్‌వీర్ సింగ్‌పై నిషేధం విధిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది.

ఫెడరేషన్ తీసుకున్న ఈ ఏకపక్ష నిర్ణయంపై రణ్‌వీర్ సింగ్ గట్టిగానే స్పందించారు. ఈ బ్యాన్‌ను సవాలు చేస్తూ ఆయన చట్టపరమైన చర్యలకు దిగారు. 'ఫెడరేషన్ ఆఫ్ వెస్ట్రన్ ఇండియా సినీ ఎంప్లాయిస్' సంస్థకు రణ్‌వీర్ లీగల్ నోటీసులు పంపడంతో వ్యవహారం కోర్టు మెట్లెక్కే పరిస్థితి వచ్చింది. రణ్‌వీర్ లీగల్ నోటీసులతో వెనక్కి తగ్గిన ఫెడరేషన్ కేవలం రెండు వారాల లోపే రణ్‌వీర్ సింగ్ పై ఉన్న బ్యాన్‌ను పూర్తిగా ఎత్తివేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా ప్రొడ్యూసర్స్ గిల్డ్ సైతం స్పందిస్తూ భవిష్యత్తులో పరస్పర అంగీకారంతో సమస్యలను పరిష్కరించుకోవాలని నిర్మాతలకు నష్టం కలిగించవద్దని పేర్కొంది. ఫెడరేషన్ బ్యాన్ ఎత్తివేయడంతో రణ్‌వీర్ సింగ్ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. లీగల్ ఇష్యూస్ అన్నీ ఓ కొలిక్కి రావడంతో రణ్‌వీర్ సింగ్ తన తదుపరి ప్రాజెక్టులపై దృష్టి పెట్టారు. ప్రస్తుతం రణవీర్ తన సరికొత్త జాంబీ కాన్సెప్ట్ చిత్రం 'ప్రళయ్' షూటింగ్ మరియు ప్రీ-ప్రొడక్షన్ పనులతో బిజీగా ఉన్నాడు. బాలీవుడ్‌లో సరికొత్త ట్రెండ్‌ను సెట్ చేయబోతున్న ఈ చిత్రం కోసం తన పూర్తి సమయాన్ని కేటాయిస్తున్నారు.

## రవితేజ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్

## రాబోతున్న 'ఇరుముడి'

## పవర్‌ఫుల్ థీమ్ సాంగ్!




మాస్ మహారాజా రవితేజ, డైరెక్టర్ శివ నిర్వాణ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్ 'ఇరుముడి' నుంచి అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఒక సాలిడ్ అప్‌డేట్ వచ్చేసింది. ఇప్పటికే ఈ మూవీ నుంచి గ్లింప్స్‌ను విడుదల చేయగా.. ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి ఒక ప్రత్యేకమైన సాంగ్ అప్‌డేట్‌ను మేకర్స్ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా పంచుకున్నారు. గత కొన్ని రోజులుగా అభిమానుల నుంచి వస్తున్న భారీ రిక్వెస్ట్‌లను పరిగణనలోకి తీసుకుని, ఈ సినిమాకు సంబంధించిన పవర్‌ఫుల్ 'ఇరుముడి' థీమ్ సాంగ్‌ను త్వరలోనే విడుదల చేయబోతున్నట్లు చిత్ర బృందం ప్రకటించింది. ఈ పాట 'విల్లాది వీరుడు వీర మణికంఠుడు' అనే పవర్‌ఫుల్ అయ్యప్ప స్వామి భక్తి గీతంగా ఉండబోతోందని తెలుస్తుంది.

ఇటీవల విడుదలైన ఈ సినిమా గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోగా, ఇందులో రవితేజ ఒక ఎమోషనల్ తండ్రి పాత్రలో సరికొత్త లుక్‌లో కనిపించబోతున్నారు. కూతురి కోసం ఒక తండ్రి పడే తపన, మద్యపానానికి దూరమై అయ్యప్ప దీక్ష స్వీకరించి ఆధ్యాత్మిక మార్గంలో సాగే ఒక ఎమోషనల్ అండ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా కథాంశం ఉండబోతోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ నటిస్తుండగా, బేబీ నక్షత్ర రవితేజ కూతురిగా కీలక పాత్ర పోషిస్తోంది. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ జి.వి. ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం ఆగస్టు 2026లో థియేటర్లలోకి రానుంది.


## ఇకపై ప్రేక్షకులను మోసం చేయలేం



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే తెలుగు, తమిళ, హిందీ చిత్రాల్లో నటిస్తున్నప్పటికీ అమ్మడు లక్ కలిసి రావడం లేదు. బ్యాక్ టు బ్యాక్ భారీ సినిమాలు చేసినప్పటికీ బాక్సాఫీసు వద్ద ఆశించినంత స్థాయిలో హిట్ అందుకోలేకపోతున్నాయి. అయినప్పటికీ పూజా క్రేజ్ మాత్రం తగ్గలేదు.. వరుస అవకాశాలు అందుకుంటూ ఫుల్ ఫామ్‌లో ఉన్నారు. ఐరన్ లెగ్ అంటూ తనపై ట్రోల్స్ వస్తున్నప్పటికీ పట్టించుకోకుండా తన పని తాను చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. త్వరలో 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' మూవీతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు ఈనేపథ్యంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న పూజా హెగ్డే చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో నటించిన అనుభవంపై ఆమె మాట్లాడుతూ.. "తెలుగు సినిమా నాకు పెద్ద స్కేల్, ఆడియన్స్ ఎనర్జీని నేర్పింది. తమిళ మూవీ కొన్ని సీన్లలో సైలెంట్‌గా ఎలా నటించాలో నేర్పింది. హిందీకి వేరే పద్ధతులు ఉంటాయి. నటిగా మనం మారకుండానే, అన్ని ఇండస్ట్రీల స్టైల్‌ను అలవాటు చేసుకోవాలి" అని చెప్పారు.

అలాగే, కమర్షియల్ సినిమాలు స్క్రీన్ మీద చూసేందుకు చాలా ఈజీగా అనిపించినా.. గ్లామర్, ఎమోషన్, కామెడీ, డ్యాన్స్, యాక్టింగ్.. ఇవన్నీ ఒకేసారి పర్ఫెక్ట్‌గా చేయడం నటీనటులకు చాలా కష్టమైన విషయమని గుర్తుచేశారు. ఈ రోజుల్లో ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లు, రీల్స్ వంటి షార్ట్ వీడియోలు ఎక్కువైపోవడంతో.. థియేటర్లలో వచ్చే సినిమాలకు ప్రేక్షకుల నుండి పెద్ద పరీక్ష ఎదురవుతోందని పూజా హెగ్డే అన్నారు. ప్రస్తుతం ప్రేక్షకులు థియేటర్లలో ఏ సినిమా చూడాలో ఎంచుకునే విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటున్నారని పూజా హెగ్డే చెప్పారు. మూవీ చూస్తున్నప్పుడు అది మనసుకు హత్తుకుందా లేదా అనేది ప్రేక్షకులు చాలా త్వరగా కనిపెట్టేస్తున్నారని అన్నారు. ఇప్పుడు ఎవరినీ అబద్ధపు ఎంటర్టైన్‌మెంట్‌తో మోసం చేయలేమని పేర్కొన్నారు. ఎందుకంటే వాళ్లకు ఫోన్లలోనే సినిమాలు చూసేందుకు ఎన్నో ఆప్షన్లు ఉన్నాయని స్పష్టం చేశారు. చివరగా, థియేటర్ల భవిష్యత్తు గురించి మాట్లాడుతూ.. "థియేటర్‌లో అందరితో కలిసి కూర్చుని సినిమా చూడటంలో ఒక వేరే మజా ఉంటుంది. అందరూ కలిసి నవ్వడం, చప్పట్లు కొట్టడం, డ్యాన్స్ చేయడం అనే అనుభూతిని ఇంట్లో కూర్చుని ఓటీటీల్లో అస్సలు పొందలేము. అందుకే కమర్షియల్ సినిమాలకు ఎప్పటికీ క్రేజ్ తగ్గదు" అని పూజా హెగ్డే చెప్పుకొచ్చారు.

## సంక్రాంతికి ఇక జాతరే !



విక్టరీ వెంకటేష్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. దగ్గుబాటి వారసత్వాన్ని అందిపుచ్చుకొని ఇండస్ట్రీలో అడుగుపెట్టిన విక్టరీ వెంకటేష్... ఏజ్ పైబడినా, అదిరిపోయే సినిమాలతో దూసుకు వెళ్తున్నారు. ముఖ్యంగా కామెడీ జోనర్ సినిమాలతో.. తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన విక్టరీ వెంకటేష్, ఈ ఏడాది రెండు సినిమాలను లైన్ లో పెట్టాడు. ప్రస్తుతం మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో ఆదర్శ కుటుంబం సినిమా చేస్తున్నాడు వెంకటేష్.

ఈ సినిమా అతి త్వరలోనే రిలీజ్ కానుంది. ప్రస్తుతం షూటింగ్ దశలో మూవీ ఉండగా... అక్టోబర్ వరకు ఫినిష్ చేసేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ పూర్తయిన వెంటనే అనిల్ రావిపూడితో సినిమా చేసేందుకు వెంకటేష్ ప్లాన్ చేస్తున్నారట. ఆ సినిమా కూడా మూడు నెలల్లో ఫినిష్ చేసి సంక్రాంతి కానుకగా రిలీజ్ చేయాలని సన్నద్ధమవుతున్నట్టు టాలీవుడ్ ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. ఇదే నిజమైతే.. ఈసారి విక్టరీ వెంకటేష్ డబుల్ ట్రీట్ ఇస్తారని నడుస్తోంది.

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >


# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper

సంపుటి : 01 | సంచిక : 143 | శుక్రవారం | 05-06-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938




## 'తండ్రిగా మాత్రమే కాదు.. నటుడిగా కూడా గర్వపడుతున్నా'

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ – సంచలన దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన పాన్ ఇండియా యాక్షన్ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' జూన్ 4, 2026 ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వచ్చి బాక్సాఫీస్ దగ్గర ఊరమాస్ జాతరను సృష్టిస్తోంది. మార్నింగ్ షోల నుంచే ఈ సినిమాకు బ్లాక్‌బస్టర్ టాక్ రావడంతో మెగా అభిమానులు థియేటర్ల వద్ద పూనకాలతో ఊగిపోతున్నారు. ఈ అఖండ విజయంపై మెగాస్టార్ చిరంజీవి సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ అత్యంత భావోద్వేగభరితమైన పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం తాను షూటింగ్ నిమిత్తం పొల్లాచిలో ఉన్నప్పటికీ, తన మనసంతా 'పెద్ది' విజయం దగ్గరే ఉందంటూ చిత్ర యూనిట్‌పై ప్రశంసల జల్లు కురిపించారు.

రామ్ చరణ్ నటన, సినిమా పట్ల తను చూపించిన అంకితభావాన్ని కొనియాడుతూ చిరంజీవి భావోద్వేగానికి లోనయ్యారు. "గత రెండేళ్లుగా ఈ సినిమా కోసం చరణ్ పడ్డ కష్టం, చూపించిన శ్రద్ధాశక్తులు అన్నీ నేను దగ్గరుండి చూశాను. 'పెద్ది' పాత్రలో పూర్తిగా లీనం కావడానికి తను అహర్నిశలు చేసిన కృషి, పట్టుదల, నిజాయితీ వెండితెరపై ప్రతి సన్నివేశంలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆ కష్టానికి దక్కిన అసలైన ప్రతిఫలమే ఈ రోజు ప్రేక్షకులు అందిస్తున్న ఈ అఖండ విజయం. చరణ్‌కు దక్కుతున్న ఈ అపారమైన ప్రేమ, ప్రశంసలు చూస్తుంటే ఒక తండ్రిగా మాత్రమే కాదు, ఒక నటుడిగా కూడా నాకు ఎంతో గర్వంగా అనిపిస్తోంది" అని చిరంజీవి తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ భారీ ప్రాజెక్ట్‌లో భాగమైన నటీనటులు – సాంకేతిక నిపుణులను చిరంజీవి పేరుపేరునా అభినందించారు. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించిన జాన్వీ కపూర్, కీలక పాత్రలు పోషించిన కన్నడ సూపర్ స్టార్ శివరాజ్‌కుమార్ గారికి, అలాగే జగపతిబాబును ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. ఇలాంటి ఒక అద్భుతమైన కథను రాసి.. అంతే అద్భుతంగా వెండితెరపై ఆవిష్కరించినందుకు దర్శకుడు బుచ్చిబాబు సానాకు మెగాస్టార్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రస్తుతం ఈ ట్వీట్ సోషల్ మీడియాను షేక్ చేస్తుంది.





## ఆ స్టార్ హీరో అంటే చాలా ఇష్టం

గోవా బ్యూటీ ఇలియానా, దేవదాసు చిత్రంతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. రామ్ పోతినేని హీరోగా తెరకెక్కిన ఈ సినిమా మంచి విజయం సాధించడంతో పాటు, ఇలియానా తన అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. మొదటి సినిమాతోనే టాలీవుడ్‌లో మంచి గుర్తింపు సంపాదించిన ఈమె అనంతరం పలువురు స్టార్ హీరోల సరసన నటించి ఎన్నో విజయాలను అందుకుంది. దీంతో టాలీవుడ్‌లో అగ్ర హీరోయిన్లలో ఒకరిగా ఎదిగింది. కెరీర్ మంచి పీక్స్‌లో ఉన్న సమయంలోనే ఇలియానా ఇతర భాషా సినిమాలపై దృష్టి పెట్టింది. ముఖ్యంగా బాలీవుడ్‌లో అవకాశాల కోసం ఎక్కువగా ప్రయత్నించింది.

ప్రారంభంలో మంచి అవకాశాలు వచ్చినప్పటికీ కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో అవకాశాలు క్రమంగా తగ్గాయి. ప్రస్తుతం ఈమె అడపాదడపా హిందీ సినిమాల్లో నటిస్తూ కెరీర్‌ను కొనసాగిస్తోంది. కొంతకాలం క్రితం ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఇలియానాకు "మీకు ఇష్టమైన టాలీవుడ్ స్టార్ హీరో ఎవరు? అనే ప్రశ్న ఎదురైంది. దీనికి ఆమె, జూనియర్ ఎన్టీఆర్ పేరు చెప్పింది. ఆయన చాలా మంచి వ్యక్తి. ఎప్పుడూ సరదాగా ఉంటారు. సెట్లో ఆయన ఉంటే ఎంతో ఉత్సాహంగా ఉంటుంది. మా ఇద్దరి కెమిస్ట్రీ కూడా ప్రేక్షకులకు బాగా నచ్చుతుంది" అని ఇలియానా తెలిపింది. ఇక వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన రాఖీ మంచి విజయాన్ని అందుకోగా, శక్తి మాత్రం ప్రేక్షకులను నిరాశపరిచింది.

## రొమాంటిక్ థ్రిల్లర్‌తో రాబోతున్న కీర్తి సురేష్

టాలీవుడ్ యంగ్ హీరోయిన్, నేషనల్ అవార్డ్ విన్నర్ కీర్తి సురేష్ గత ఏడాది 'రివాల్వర్ రీటా'తో ప్రేక్షకుల ముందుకు వచ్చినప్పటికీ పెద్దగా మెప్పించలేకపోయింది. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్స్ అనౌన్స్ చేస్తూ ఫుల్ బిజీ బిజీగా గడుపుతోంది. తెలుగులో విజయ్ దేవరకొండ సరసన 'రౌడీ జనార్ధన' చేస్తుండగా.. రాజ్‌కుమార్ రావు సరసన 'రఫ్తార్' చిత్రంలో ప్రధాన పాత్రలో కనిపించనుంది. ఆదిత్య నింబాల్కర్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అనురాగ్ ఠాకూర్, రోహన్ వర్మ, తాన్యా మణిక్తాలా, రజత్ కపూర్ కీలక పాత్రల్లో నటించారు. ఇది దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 16, 2026న థియేటర్లలో విడుదల కానుంది.

మరోవైపు.. ప్రవీణ్ ఎస్ విజయ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'సత్యవాన్ సావిత్రి' అనే కోర్టు రూమ్ లీగల్ డ్రామా ప్రాజెక్ట్‌ను కూడా కీర్తి ఇటీవల ప్రకటించింది. మలయాళంలో ఆంటోనీ వర్గీస్ పెపేతో కలిసి 'తోట్టం' అనే చిత్రంలోనూ ఆమె నటిస్తోంది. ఇవే కాకుండా, టాలీవుడ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ కలిసి చేయబోయే మల్టీస్టారర్ చిత్రంలో కూడా కీర్తి సురేష్ ఒక హీరోయిన్‌గా నటించబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాలు ఇంకా విడుదల కాకముందే.. కీర్తి సురేష్ మరో కొత్త ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. ఈ కొత్త మూవీ ఒక వినూత్నమైన రొమాంటిక్ థ్రిల్లర్ కథాంశంతో రాబోతున్నట్లు సమాచారం. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రానప్పటికీ, కీర్తి సురేష్ లైనప్ చూసి నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు.

# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper

సంపుటి : 01 | సంచిక : 143 | శుక్రవారం | 05-06-2026 | ఎడిటర్ : బోయపాటి డి కె | ఫోన్ : 7337375938







## మహిళలకే రూల్స్ ఎందుకు?



బాలీవుడ్ యంగ్ హీరోయిన్ త్రిప్తి డిమ్రి 'యానిమల్' సినిమాతో ఇండస్ట్రీకి వచ్చి మొదటి ప్రాజెక్ట్‌తోనే హిట్ అందుకుంది. దీంతో అమ్మడు క్రేజ్ భారీగా పెరగడంతో పాటుగా వరుస అవకాశాలు క్యూ కట్టాయనడంలో అతిశయోక్తి లేదు. ఇక ఇందులో రణ్‌బీర్ కపూర్ ప్రియురాలు జోయాగా నటించిన త్రిప్తి తన అందచందాలతో, బోల్డ్ సీన్స్‌లో నటించిన ఆమెకు ఫుల్ ఫేమ్ వచ్చింది. కానీ కొందరు విమర్శలు కూడా చేశారు. అయినప్పటికీ త్రిప్తి అవన్నీ పట్టించుకోకుండా.. తన పని తాను చేసుకుంటూ ముందుకు సాగుతోంది. ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ 'స్పిరిట్'లో నటిస్తోంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రాబోతున్న ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా.. త్రిప్తి ఫుల్ బిజీగా ఉంది. అయినప్పటికీ నిత్యం పలు ఇంటర్వ్యూల్లో పాల్గొంటోంది. తాజాగా, త్రిప్తి 'యానిమల్' సమయంలో తనపై వచ్చిన విమర్శలను ఖండిస్తూ.. షాకింగ్ కామెంట్స్ చేసింది. "మహిళలను సమాజంలో ఎలాగైనా జడ్జ్ చేస్తారు. నువ్వు ఏం చేసినా సరే, జనాలు ఏదో ఒకటి అంటూనే ఉంటారు. నువ్వు చేసే పని వల్ల సగం మంది సంతోషపడితే, ఇంకో సగం మంది నీపై కోపంగా ఉంటారు.

ఇది ఇలా సాగుతూనే ఉంటుంది, దీని గురించి మనం చేయగలిగింది ఏమీ లేదు. అందుకే మనం ఏ పని చేసినా సరే.. పూర్తి నిజాయితీతో చేయాలి. నేను చేసే ప్రతి పనిలో నా 200 శాతం కష్టాన్ని పెడతాను" అని చెప్పుకొచ్చింది. అలాగే తనపై వస్తున్న విమర్శలపై మాట్లాడుతూ.. "సినిమాల్లో ఒక స్టార్ హీరో బోల్డ్ క్యారెక్టర్ చేసినప్పుడు, ఇంటిమేట్ సీన్స్ చేసినప్పుడు ప్రేక్షకులు చప్పట్లు కొడతారు. కానీ ఒక మహిళా నటి అదే పని చేస్తే ఎందుకు అంత ఈజీగా జడ్జ్ చేస్తారు. బోల్డ్ సీన్స్ చేయడంలో వారికి లేని రూల్స్ మాకెందుకో నాకు అర్థం కాదు. అందుకే ఎవరేమన్నా మన గురించి మనం చూసుకోవాలి.. మాట్లాడేవాళ్లు మాట్లాడుకుంటూనే ఉంటారు. ఎందుకంటే నేను ఏ ఉద్దేశంతో ఆ పని చేశానో అవతలి వాళ్లకి తెలియదు కదా! కొన్ని రోజులు ఈ అనవసరపు మాటలను మనం పట్టించుకోకుండా వదిలేయగలం, కానీ కొన్ని రోజులు అవి మనల్ని బాగా కుంగదీస్తాయి. ఇదంతా జీవితంలో ఎదిగే క్రమంలో ఒక భాగమే. ఆ మాటలు నన్ను కొంచెం బాధించినా.. నేను ఆ పెయిన్‌ను నా యాక్టింగ్‌లో చూపిస్తాను" అని ఎమోషనల్ అయింది.

## అల్లు అర్జున్ కొత్త సినిమాకు బ్రేకులు..?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ఇండస్ట్రీలో అతి తక్కువ సమయంలోనే పాపులర్ హీరోగా మారిన వారిలో అల్లు అర్జున్ మొదటి వరుసలో ఉంటారు. అలాంటి అల్లు అర్జున్ పుష్ప సినిమాతో పాన్ ఇండియా హీరోగా మారారు. ఆ తర్వాత వరుసగా పెద్ద సినిమాలకు సైన్ చేస్తున్నారు. ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో పెద్ద సినిమా చేస్తున్నారు. సన్ పిక్చర్స్ నిర్మాణంలో వస్తున్న ఈ సినిమానే రాకా. ఈ మూవీ షూటింగ్ దశలో ఉండగా, వచ్చే ఏడాది రిలీజ్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఇది ఇలా ఉండగా అల్లు అర్జున్ అభిమానులకు ఊహించని షాక్ తగిలింది. అల్లు అర్జున్, లోకేష్ కనగరాజ్ సినిమా ఆగిపోయిందంటూ సోషల్ మీడియాలో రకరకాల పోస్టులు వైరల్ అవుతున్నాయి. పాన్ ఇండియా హీరో, క్రేజీ డైరెక్టర్ ప్రాజెక్టు మూలకు పడిందని ప్రచారం చేస్తుండగా.. దాన్ని ఏఏ23 తో కొంతమంది లింక్ చేస్తున్నారు. ఈ తరుణంలో రచయిత రత్నకుమార్ పరోక్షంగా దీనిపై క్లారిటీ ఇచ్చారు. అల్లు అర్జున్-లోకేష్ ప్రాజెక్టు కొనసాగుతుందని హింట్ ఇచ్చారు. కమల్ హాసన్ విక్రమ్ మూవీకి నాలుగేళ్లయిన సందర్భంగా ట్వీట్ చేసిన ఆయన...ఏఏ23 మూవీ కోసం ఎదురుచూస్తున్నట్లు వెల్లడించారు.

## ఆ పాత్రకు భయపడ్డా



నేషనల్ క్రష్ రష్మిక బాలీవుడ్‌లో వరుస సినిమాలు చేస్తూ ఫుల్ క్రేజ్ రాబట్టుకుంటోంది. యానిమల్, చావా వంటి బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్న తర్వాత మల్టీ స్టారర్ ప్రాజెక్ట్ 'కాక్‌టైల్-2'తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. బాలీవుడ్ స్టార్ హీరో షాహిద్ కపూర్, కృతి సనన్, రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ సినిమాను హోమి అదజానియా తెరకెక్కిస్తున్నారు. 2012లో విడుదలైన 'కాక్‌టైల్'కు సీక్వెల్‌గా రాబోతున్న ఆ మూవీ షూటింగ్ పూర్తి చేసుకుని జూన్ 19న విడుదలవనుంది. ఈనేపథ్యంలో.. ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేయగా.. అది కాస్త హైప్ క్రియేట్ చేసింది. 'కాక్‌టైల్-2' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న రష్మిక తన పాత్రకు సంబంధించిన విషయాలను పంచుకుంది. ఈ సినిమాలో రష్మిక పోషించిన 'దియా' అనే క్యారెక్టర్‌లో కనిపించనుంది.

ఆ పాత్రకు ఒప్పుకోవడం తనకు అంత తేలికైన నిర్ణయం కాదని చెప్తూ.. "నిజం చెప్పాలంటే.. ఈ రోల్ చేయడానికి నేను మొదట్లో చాలా భయపడ్డాను. ఎందుకంటే నా సినీ కెరీర్‌లోనే ఇంతవరకు నేను ఇంత అల్ట్రా మోడ్రన్ లుక్‌లో ఎప్పుడూ కనిపించలేదు. నా పాత సినిమాల వల్ల ప్రేక్షకులు నా నుండి ఎప్పుడూ సీరియస్, ఎమోషనల్ అండ్ డ్రామాతో కూడిన పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్‌ను ఆశిస్తారు" అని రష్మిక చెప్పుకొచ్చింది. కానీ మొదటిసారి నేను చాలా లైట్ హార్టెడ్, అంటే స్నేహం, అల్లరి, ప్రేమ చుట్టూ తిరిగే ఒక సరదా పాత్రను చేశానని అన్నారు. మొదట్లో తాను ఇలాంటి సినిమా చేయడం కరెక్ట్ కాదా? అని తనలో తానే చాలా సందేహించానని చెప్పింది. కానీ, ఇంతకుముందు తాను ఎప్పుడూ ఇలాంటి పాత్ర చేయలేదు కాబట్టి.. ఖచ్చితంగా చేసి తీరాలని గట్టిగా ఫిక్స్ అయ్యానని పేర్కొన్నారు. ఎందుకంటే ప్రేక్షకులు కూడా ఎప్పుడూ కొత్తదనాన్ని, ఒక సర్‌ప్రైజ్‌ను ఆశిస్తారని.. అందుకే ఈ సినిమా తనకు పర్ఫెక్ట్ ఛాయిస్ అనిపించిందని అని రష్మిక చెప్పుకొచ్చింది.

## రాఘవ కూతురు కొత్త ఎంట్రీ



కొరియోగ్రాఫర్, హీరో, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌గా టాలీవుడ్, కోలీవుడ్‌లలో తనకంటూ ఒక సెపరేట్ ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు రాఘవ లారెన్స్. ప్రస్తుతం ఆయన 'కాంచన-4', లోకేష్ కనగరాజ్ 'బెంజ్', ప్రతిష్ఠాత్మక చిత్రం 'కాలభైరవ'లతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇదిలా ఉంటే లారెన్స్ కుటుంబం నుంచి మరో క్రేజీ స్టార్ కిడ్ త్వరలోనే సినీ ఎంట్రీ ఇవ్వబోతున్నరానే వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. లారెన్స్ కూతురు రాఘవి ఇండస్ట్రీలోకి అడుగుపెట్టేందుకు సర్వం సిద్ధమైందట.

సాధారణంగా స్టార్ల వారసులు, ముఖ్యంగా కూతుళ్లు ఇండస్ట్రీలోకి వస్తున్నారంటే హీరోయిన్లుగానో లేదా ప్రొడ్యూసర్లుగానో ఎంట్రీ ఇస్తుంటారు. కానీ రాఘవి మాత్రం అందరి రూట్‌కు భిన్నంగా ఏకంగా 'దర్శకురాలిగా' ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్నారని సమాచారం. రాఘవికి చిన్నప్పటి నుంచే సినిమా మేకింగ్, స్క్రీన్ ప్లే పట్ల విపరీతమైన ఆసక్తి ఉందట. దీంతో ఆమె అమెరికా వెళ్లి డైరెక్షన్ టెక్నాలజీలో ప్రొఫెషనల్ కోర్సు కూడా పూర్తి చేసి భారత్‌కు తిరిగొచ్చారు. పరిశ్రమలో ఎవరైనా డైరెక్టర్ కావాలంటే పెద్ద పెద్ద దర్శకుల దగ్గర ఏళ్ల తరబడి అసిస్టెంట్‌గా, అసోసియేట్‌గా పనిచేసి అనుభవం సంపాదిస్తారు. కానీ రాఘవి మాత్రం ఎలాంటి ముందస్తు ప్రాక్టికల్ ఎక్స్‌పీరియన్స్ లేకుండా, నేరుగా డైరెక్టర్ సీట్లో కూర్చోబోతున్నారు. నేరుగా మెగాఫోన్ పట్టేందుకు సిద్ధమై ఆమె ఒక రకంగా భారీ రిస్క్ తీసుకోబోతోందని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అయితే అమెరికాలో నేర్చుకున్న టెక్నాలజీ, తనకున్న విజన్ మీదున్న నమ్మకంతోనే ఆమె ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

కూతురి పట్టుదలను చూసి లారెన్స్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారట. ఈ మొదటి సినిమాను తన సొంత బ్యానర్‌పై, భారీ బడ్జెట్‌తో తనే స్వయంగా నిర్మించడానికి లారెన్స్ రెడీ అయ్యారని చెబుతున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన కథ కూడా రెడీ అయినట్లు సమాచారం. గతంలో తన తమ్ముడు ఎల్విన్ లారెన్స్‌ను హీరోగా పరిచయం చేసి సపోర్ట్ ఇచ్చిన లారెన్స్.. ఇప్పుడు తన కూతురిని కూడా డైరెక్టర్‌గా లాంచ్ చేస్తూ తన ఫ్యామిలీ నుంచి మరో కొత్త టాలెంట్‌ను పరిశ్రమకు అందిస్తున్నారని చెబుతన్నారు. మరి రాఘవి తన మొదటి సినిమాతో ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో వేచి చూడాలి. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.